
## ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..!

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త

పట్టణంలోని స్పందన హాస్పిటల్ నందు ఈనెల 20వ తారీఖున ఆదివారం ఉచిత జనరల్ సర్జరీ వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరంలో అనారోగ్యంగా ఉన్న రోగులు అనుభవములైన వైద్యులచే హెర్నియా, హైడ్రోసిల్, థైరాయిడ్, రొమ్ములో గడ్డలు, అల్సర్, ఫిస్టులా, ఫైల్స్,అపెండిక్స్, గాల్ బ్లాడర్లో రాళ్లు, శరీరంపై గడ్డలు మొదలైన వాటిని పరీక్షించి చికిత్సలు అత్యంత నైపుణ్యంతో లాప్రోస్ పిక్ సర్జరీ ద్వారా నిర్వహిస్తామని తెలిపారు. ఉచిత వైద్య పతకాలకు ఇన్సూరెన్స్ కలవారికి ఉచితముగాను ఏపథకము వర్తించనిపేదలకు తగ్గింపు ఫీజుతోనూ ఆపరేషన్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశమును ప్రతి ఒక్కరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ లకు 8500858888, 9440119444 సంప్రదించారని తెలిపారు.

## ఎంటీఎస్ టీచర్లకు న్యాయం చేస్తాం ..!

**మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి..!**



మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికు వినతి పత్రాన్ని అందజేస్తున్న ఎంటిఎస్ ఉపాధ్యాయులు

మడకశిర టౌన్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త,

డీఎస్సీ 1998 ఎంటీఎస్ టీచర్లకు న్యాయం చేస్తామని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ప్రకటించారు. మడకశిరలోని రోడ్లుభవనాలశాఖ అథితి గృహంలో బుధవారం మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి ని నియోజకవర్గంలోని ఎంటీఎస్ టీచర్లు కలిసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియజేసుకున్నారు. ఈ మేరకు వినతిప్ త్రం సమర్పించుకున్నారు. 25 సంవత్సరాల తరువాత ఉద్యోగం ఇచ్చికూడా న్యాయం జరగడం లేదన్నారు. ఉద్యోగం అనేది మూడుదినాల ముచ్చటగా మారిందన్నారు. కనీసం 12 నెలల వేతనం ఇచ్చేలా, 62 సంవత్సరాల రిటైర్మెంట్ అయ్యేలా ప్రభుత్వం ఉత్తర్వులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో స్పందించిన ఆయన మాట్లాడుతూ 1998 ఎంటీఎస్ టీచర్లలో 90 శాతం తెలుగుదేశం సానుభూతిపరులు, కార్యకర్తలు ఉన్నారని మీకు తప్పకుండా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖమంత్రి లోకేష్‌లతో మాట్లాడి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. మీరు అడగడంలో న్యాయం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎస్ ఉపాధ్యాయులు మడకశిర మండలం నుంచి కేవీ చంద్రాచారి, మెళవాయి శ్రీనివాసులు, అమరాపురం నుంచి హనుమంతరాయుడు, ఎంఎన్ కృష్ణ మూర్తి, నరసింహ మూర్తి, తిప్పేస్వామి, రఘు, అగళి నుంచి కాంతరాజు, గంగన్న, గుడిబండ నుంచి రఘు, రొళ్ల నుంచి గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నుండి వెళ్లిపోయిన మహిళ

**మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు**

బత్తలపల్లి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

మండలంలోని వెంకట గారి పల్లి గ్రామానికి చెందిన కుంచపు సాయి లక్ష్మి మంగళవారం చిన్న కుమార్ని కలిసి ఇంటి నుండి వెళ్లిపోయినట్లు భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెంకట గారి పల్లికి చెందిన కొంచెం హరికుమార్ బేల్దారు పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. హరికుమార్ కు 10 సంవత్సరాల క్రితం కొత్తచెరువు చెందిన సాయి లక్ష్మితో వివాహం జరిగిందన్నారు. వీరికి ఐదు సంవత్సరాల హర్షవర్ధన్, మూడు సంవత్సరాల ప్రశాంత్ అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు. హరికుమార్ మంగళవారం యధావిధిగా బేల్దారి పనికి ఇంటి నుంచి వెళ్లిన తర్వాత సాయి లక్ష్మి తన చిన్న కుమారుని తీసుకొని ఇంటి నుండి వెళ్లిపోయిందని, నిన్నటి నుండి తన భార్య కొరకు వెతికినప్పటికీ ఆచూకీ లభించక పోవడంతో బుధవారం పోలీస్ స్టేషన్కు వచ్చి తన భార్య కనిపించలేదు అని ఫిర్యాదు చేశాడన్నారు. భర్త ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ముస్లిం సోదరులు ర్యాలీ

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్, 16(ప్రభాతవార్త



ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



తహసిల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

మండల, కేంద్రమైన చెన్నై కొత్తపల్లి యందు మండల ముస్లిం మైనార్టీ సోదరులు, బుధవారం,వక్ఫ్ సవరణ బిల్లుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లుకు ముస్లిం మైనార్టీ నాయకులు, చెన్నై కొత్తపల్లి ప్రధాన రహదారి యందు, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు, అనంతరం, అక్కడ తహసీల్దార్ కు వినతి పత్రం అందించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వర్ఫ్బ బోర్డ్ సవరణ బిల్లుతో ముస్లిం సమాజం, ముస్లిం సమాజం పూర్తిగా నష్టపోతుందని, ముస్లింల ఆస్తులు అన్యాక్రాంతం అవుతాయని, ఈ బిల్లు సవరణలో ఇతరులను, కమిటీ సభ్యులుగా నియమించడం, ముస్లింల మనోభావాలను అవమానించే, విధంగా ఉన్నాయని, కావున వర్ఫ్బ సవరణ బిల్లును రద్దుపరిచి ముస్లింలకు న్యాయం చేయాలని అన్నారు, కేంద్ర ప్రభుత్వం, వర్ఫ్బ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం మైనార్టీస్ ల తోపాటు మత పెద్దలు పాల్గొన్నారు.

## తన భర్తను కాపాడండి ప్రభూ!

**దాతల సహాయం కోసం విన్నపం**

అమరాపురం ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ఐసీయు లో ఉన్న దృశ్యం

మండల పరిధిలోని బసవనపల్లి గ్రామానికి చెందిన నరసింహమూర్తి (33)రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై తుమకూరు లో చికిత్స పొంది అనంతరం బెంగళూరు కణ్వ ఆసుపత్రికి తరలించినట్లు దాతలు ముందుకు వచ్చి తన భర్త ప్రాణాలను కాపాడాలని బాధితుడి భార్య మంజమ్మ చిన్నారులు వేడుకుంటున్నారు. ప్రమాదం జరిగినప్పటి నుండి మెమొరీ లాస్ అయ్యి కోమాలో ఉన్నట్లు ప్రస్తుతం చికిత్స కోసం దాదాపు 30 లక్షలు అవసరమని డాక్టర్లు తెలియజేసినట్లు కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేద కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న నరసింహమూర్తి ప్రతినిత్యం పూసల వ్యాపారం చేసి తన కుటుంబాన్ని పోషించుకునేవాడని దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై ప్రస్తుతం కోమాలో ఉండడంతో అతని భార్య మంజమ్మ , ఇద్దరమ్మాయిలు చందన, లక్ష్మి లు అభాగ్యులుగా దీనస్థితిలో ఉన్నారు. నిరుపేద కుటుంబం కాబట్టి దాసరి కాలనీలో ఉన్న కాలనీవాసులు ఉడుత భక్తిగా చందాలు వేసుకుని ఇప్పటివరకు నరసింహమూర్తికి వైద్య ఖర్చులను భరించారు. పూర్తిస్థాయిలో ఆదుకోలేని స్థితిలో ఉన్న దాసరి కాలనీవాసులు మరియు నరసింహమూర్తి భార్య పిల్లలు దయాత హృదయంతో దాతలు, సంస్థలు ముందుకు వచ్చి వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని దీనంగా వేడుకుంటున్నారు. కోమలో ఉన్న నిరుపేద నరసింహమూర్తి ప్రాణాలను కాపాడడానికి దయ కలిగిన దాతలు ఆర్థిక సహాయాన్ని ఫోన్ పే నెంబర్ 79935 39901 చేసి ఆదుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వం తమ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని ఆమె కోరారు.

## అగ్నిప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం

**-విపత్తు నివారణ, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య**

**-మంటలు ఆర్పడాన్ని ప్రయోగాత్మకంగా వివరించిన అగ్నిమాపక దళం**

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



వంటగదిలో గ్యాస్ సిలెండర్ నుండి మంటలు చెలరేగినపుడు ఆర్పడాన్ని ప్రయోగాత్మకంగా వివరిస్తున్న అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య సిబ్బంది



ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

వంటగదిలో అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తత, తగిన జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని ఉరవకొండ విపత్తు స్పందన, అగ్నిమాపకశాఖ అధికారి ఎ.భీమలింగయ్య సూచించారు. ఈనెల 14వ తేది నుండి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీలో గ్యాస్, ఎలక్ట్రిక్, అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్యాస్ సిలెండర్ నుండి మంటలు చెలరేగినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు, గృహిణులకు ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. వంటింటి క్రింద, పైభాగాల్లో గాలి, వెలుతురు ఉండేటట్లు చూసుకోవాలని, చెడిపోయిన గ్యాస్ ట్యూబ్‌ను ఐ.ఎస్.ఐ మార్కుగల క్రొత్త ట్యూబ్‌తో మార్చుకోవాలని, ఎల్.పి.జి వాడకం పూర్తీఅయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వ ఆపి వేయాలన్నారు. గ్యాస్ లీక్ అవుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే రెగ్యూలేటర్ ఆపివేసి, ఆ సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయరాదన్నారు. మండుతున్న స్టవ్‌లతో కిరోసిన్ పోయరాదని, వంట చేసే సమయంలో నూలు వస్తువులు, లేదా ఏప్రాన్ ధరించాలన్నారు. దుస్తులకు ప్రమాద వశాత్తు నిప్పంటుకుంటే పరుగెత్తకుండా నేలపై దొర్లడం లేదా దుప్పటి చుట్టుకోవడం చేయాలన్నారు. కాలిన శరీర భాగాల మీద చల్లని నీరు పోయాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటించడం ద్వార అగ్నిప్రమాదాలను నివారించుకొని ఆస్తి, ప్రణ నష్టాలు జరుగకుండా చూసుకోవచ్చని కరపత్రాలు పంపిణీ చేశారు.

## ఫీడర్ ఛానల్, నీటి తొట్టెల నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**ఏపీడి వెంకటా చలపతి, ఎంపీడీవో రంగారావు**

తాడిమర్రి ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)



నీటి తొట్టెల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న తాడిమర్రి ఎంపీడీవో, అధికారులు

మండల పరిధిలోని నారసింపల్లి, నిడిగిల్లు గ్రామాలలో చేపట్టిన ఫీడర్ ఛానల్ మరియు నీటి తొట్టెల నిర్మాణం పనులను నాణ్యతగా త్వరితగతిన పూర్తి చేయాలని ఏపీడి వెంకటాచలపతి, ఎంపీడీవో రంగారావులు ఆదేశించారు. బుధవారం నార్సింపల్లి నిడిగల్లుగ్రామాలలో పర్యటించి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రత వల్ల మూగజీవాల దాహాన్ని తీర్చేందుకు నీటితొట్టెల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అన్నారు. ప్రస్తుతం కూలీలకు 307, రూపాయల వేతనం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధి కూలీలకు గత నాలుగు నెలలుగా వేతనాలు అందలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈవిషయంపై అధికారులు స్పందిస్తూ పెండింగులో ఉన్న వేతనాలను వారంలోగా కూలీల ఖాతాల్లో జమ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పని దినాలను పూర్తిచేసుకుని లబ్ధి చేకూర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, ఈ సి అశోక్ కుమార్ రెడ్డి ,తోపాటు ఫీల్డ్‌అసిస్టెంట్లు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## నేడు తపాలా ప్రమాద బీమా పై అవగాహన సదస్సు

అమరాపురం, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



తపాలా పోస్ట్ మాస్టర్ దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం నందు గురువారం గ్రామీణ తపాలా ప్రమాద బీమాపై అవగాహన కార్యక్రమాన్ని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న సచివాలయం వద్ద అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు అమరాపురం సబ్ పోస్ట్మాస్టర్ దాసరి రాజశేఖర్ తెలిపారు. అదేవిధంగా అమరాపురం పట్టణానికి చెందిన వ్యక్తి మృతి చెందడంతో అతడు ఈ బీమా చెల్లించడంతో ప్రస్తుతం అతనికి 10 లక్షల రూపాయలు చెక్కును హిందూపురం సూపరెండెంట్ ఆఫ్ పోస్టల్ అధికారి మరియు మడకశిర ఇన్స్పెక్టర్ జిలాన్ భాష ఆధ్వర్యంలో చెక్కును పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజలు అత్యధిక సంఖ్యలో విచ్చేసి పోస్టల్ అధికారులు సమక్షంలో అందించే బీమా సౌకర్యం పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడి కార్యకర్తలు సచివాలయ సిబ్బంది కార్మికులు ఉపాధి కార్మికులు ఆటో కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల సిబ్బంది అగ్రహారం చంద్రశేఖర్, వలస నాగేంద్ర ప్రసాద్, తమ్మడేపల్లి నాగేగౌడ, మద్దనకుంట హనుమంతరాయ, హలుకూరు మధుసూదన్, చిట్నడుకు పణీంద్ర, ఆలదపల్లి భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాక

అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

ఈ నెల 18న మండల పరిధిలోని ముత్తేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన వీరముత్తప్ప స్వామి దేవాలయం ప్రారంభానికి కళిశ, విగ్రహ స్థాపనకు స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరవుతారని ఆలయ మండలి వారు తెలిపారు.

## ఈదురుగాలులతో అరటి రైతులకు భారీ నష్టం

**రైతులను అన్ని విధాల ఆదుకుంటాం, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి**

తాడిమర్రి ఏప్రిల్ 16 (ప్రభాతవార్త)



గాలి వాన బీభత్సంతో నేలకొరిగిన అరటి తోటను పరిశీలిస్తున్న జనసేన నాయకులు



నష్టపోయిన అరటి రైతులతో మాట్లాడుతున్న చిలకం మధుసూదన్ రెడ్డి

తాడిమర్రి మండలంలో పకృతి వైపరీత్యాలతో అనేక గ్రామాలలో అరటి, మొక్కజొన్న, దానిమ్మ రైతులకు తీరని నష్టం వాటిల్లిందని గాలివాన బీభత్సం రైతులకు కష్టాలు కన్నీళ్లు మిగిల్చిందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిధిలోని పిన్నదరి గ్రామంలో పర్యటించిన ఆయన సోమవారం రాత్రి గాలివాన బీభత్సంతో నేలకొరిగిన అరటి తోటలను పరిశీలించి సంబంధిత రైతులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిన్నదరి గ్రామానికి చెందిన జనసేన నాయకులు ఆకుల రంగనాయకులు, ఆకుల హరి, లోకేష్ లకు చెందిన సుమారు8,ఎకరాల పొలంలో సాగుచేసిన అరటి తోట కోతకు వచ్చిన సమయంలో ఈదురు గాలులకు పూర్తిగా నేలమట్టమైందని అన్నారు. అలాగే గత నెలలో దాడి తోట, నాయన పల్లి, తురకవారి పల్లి గ్రామాలలో ప్రకృతి ప్రకోపానికి అరటి, దానిమ్మ, మొక్కజొన్న పంటలు పూర్తిగా నాశనం అయ్యాయని ఈ సంఘటనతో అనేకమంది రైతులు సర్వం కోల్పోయారని ఆవేదన చెందారు. ప్రకృతి వైపరీత్యం వల్ల పంటలు నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. పంట నష్టం పై అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని హార్టికల్చర్ అధికారులను ఆదేశించడం జరిగిందని నివేదిక వచ్చిన తర్వాత ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి దూది జయరామాంజనేయులు, మండల కన్వీనర్ ఎర్రమల మోహన్ గౌడ్, డీలర్ రామచంద్రారెడ్డి, గోపాల్, శ్రీకాంత్, శ్రీనివాసులు, బిజెపి నాయకులు అనుగుత్తి రమణ, శ్రీనివాసులు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్ రాజశేఖర్‌తోపాటు బాధితరైతులు పాల్గొన్నారు.

## విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం రైతులు నమోదు చేసుకునేలా చేయండి

**-రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమీక్షలో ఏవో జి.శుభకర్**



రైతు సేవా కేంద్రాల సిబ్బందితో సమీక్షలో మాట్లాడుతున్న మండల వ్యవసాయాధికారి జి.శుభకర్

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

రైతులు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ సూచించారు. పట్టణంలోని ఉద్యానశాఖ కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బందితో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు, పీఎం కిసాన్, యాంత్రీకరణ పథకం గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జి.శుభకర్ మాట్లాడుతూ రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య అమిద్యాలో 32శాతం, రాకెట్లలో 45శాతం, పెద్ద కౌకుంట్లలో 46శాతం మంది రైతులు మాత్రమే నమోదు చేసుకోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకానికి రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి కనుక రైతులందరూ గమనించి రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేసుకునేలా చూడాలన్నారు. యాంత్రీకరణ పథకం గురించి అవగాహన కల్పించి, పీఎం కిసాన్ పథకానికి నమోదు చేసుకున్న అర్హులైన రైతుల వివరాలను అందజేశారు. ఈ సమీక్షా సమావేశంలో ఏఈవో భరత్, ఆర్ఎస్కేల సిబ్బంది పాల్గొన్నారు.

## పోషన్ పక్వాడ కార్యక్రమానికి జడ్పిటిసి

అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

మండల పరిధిలోని ఉల్లెకెర దేవరపల్లి గ్రామంలో ఐసిడిఎస్ శాఖ వారు నిర్వహించిన పోషన్‌పక్వాడ కార్యక్రమానికి జడ్పిటిసి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా పోషక పదార్థాల గురించి చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు పోషక పదార్థాలు ఎంత మోతాదులో ఇవ్వాలి, కూరగాయలు, ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని ఏ విధంగా అందించాలన్న విషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఎంపిటిసి జయమ్మ, సురేష్, సూపర్‌వైజర్ లీలావతి, ఎమ్మెల్‌హెచ్‌పి హేమ, దేవరాజు, టీచర్లు హాజరయ్యారు.

## ఆర్డిటి సంస్థ తరుపున ఆర్థిక సాయం

అగళి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త

అగళి మండలం ఇండియా పర్ ఇండియా ప్రోగ్రం ద్వారా తల్లి దండ్రులు లేని, పిల్లల చదువుకు, తలసేమియా వ్యాధి ద్వారా పిల్లలకు, రక్తమర్పిడి, ఆర్‌డిటి సంస్థ ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు, మంచి మనసున్న అగళి ఫణికుమార్ కుమారుడు 5000 ఉమేష్ జడ్పిటిసి 2000 దొక్కలపల్లి కుమారస్వామి 1000 శ్రీనివాసులు 500 అలాగే గ్రామాలలో ప్రజలు మంచి మనసు తో సహాయం అందించిన దాతలకు ఆర్‌డిటిఏరియా కోఆర్డినేటర్. ఓబులేసు, నాగమణి, గ్రామ ప్రజలు అభినందించారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఆర్‌డిటి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ ఓబులేసు

## కార్బైడ్ రహిత పండ్ల వినియోగం ద్వారా ప్రజారోగ్యాన్ని కాపాడాలి

**జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

సత్యసాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పిలుపునిస్తూ, కార్బైడ్ రహిత పండ్ల వినియోగం ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆహార సురక్షణ మరియు ప్రమాణాల చట్టం 2006ను కఠినంగా అమలు చేయాలని పేర్కొంటూ, మామిడి, అరటి, బొప్పాయి, దానిమ్మ వంటి పండ్లను క్యాల్షియం కార్బైడ్ వంటి హానికర రసాయనాలతో కృత్రిమంగా మగ్గబెడితే, ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. ఇటువంటి చర్యలు చట్టరీత్యా నేరంగా పరిగణించబడి, ఆరు నెలల జైలు శిక్ష లేదా రూ.1,00,000 జరిమానా విధించవచ్చని స్పష్టం చేశారు.కృత్రిమంగా మగ్గబెట్టిన పండ్లపై అనుమానం ఉన్న వెంటనే ఆహార భద్రత అధికారుల నెంబర్ 9441463315కు ఫిర్యాదు చేయవలసిందిగా కోరారు.ఈ సమావేశంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పి. తస్లిమా, ఎస్. రామచంద్ర గౌడ్, వ్యవసాయ అధికారి ఏ. సుబ్బారావు, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద, ఆర్టీవో తదితరులు పాల్గొన్నారు.

## సెపక్‌తక్రా క్లబ్బులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ

**- జాతీయస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు అభినందనలు**

ఉరవకొండ, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



సెపక్‌తక్రా క్లబ్‌లకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేస్తున్న దృశ్యం

జిల్లాలోని 12 సెపక్‌తక్రా క్లబ్బులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ జరిగింది. పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో సెపక్‌తక్రా వార్షిక కార్యవర్గ సమావేశం బుధవారం జరుగగా ఇండోర్ స్టేడియం ప్రసిడెంట్ డాక్టర్ ఎన్.వి.ఎస్.చౌదరి, జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ ప్రసిడెంట్ ఎం.ఎన్.షాహీన్ ముఖ్య అతిధులుగా హాజరై సెపక్‌తక్రా క్లబ్బులకు స్పోర్ట్స్ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ సమావేశంలో గత ఏడాది జాతీయ స్థాయిలో జరిగిన పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెపక్‌తక్రా అసోసియేషన్ ఛైర్మెన్ సప్తగిరి మల్లి, ఇండోర్ స్టేడియం వైస్ ప్రసిడెంట్ నర్రా కేశన్న, చార్లెస్, సోమశేఖర్, వ్యాయామ ఉపాధ్యాయులు మారుతీప్రసాద్, నాగరాజు, మంజునాథ్, ప్రభాకర్, రాజేష్, హలీమా, కృష్ణ శ్యామల, రుద్ర అనీత, నాగేంద్ర, ఎర్రిస్వామి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధి నిరోదక టీకాలు, వడదెబ్బపై అవగాహన కార్యక్రమం



వడదెబ్బ, వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

సత్యసాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 16 ప్రభాతవార్త:

పుట్టపర్తి పట్టణంలోని వివేకానంద రోడ్డు, చిత్రావతి రోడ్డు, గ్రౌండ్ ప్రాంతాల్లో బుధవారం సామాజిక ఆరోగ్య అధికారి నాగేష్ ఆధ్వర్యంలో వ్యాధి నిరోదక టీకాలు, వడదెబ్బపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గర్భవతులు తప్పనిసరిగా తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలని, సకాలంలో వ్యాధి నిరోదక టీకాలు వేయించుకోవాలని సూచించారు. అలాగే ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలని, పుట్టిన వెంటనే బిడ్డకు తల్లి పాలు పట్టించవలసిన అవసరం ఉందని వివరించారు. శిశువులు ఆరోగ్యంగా ఎదగాలంటే వారికి సకాలంలో టీకాలు వేయించాలనీ, మాత శిశు సంరక్షణ కార్డు, జన్మ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు వంటి కీలక పత్రాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు.వడదెబ్బ నివారణకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించుతూ, ఉదయం 10 గంటల తర్వాత లేదా మధ్యాహ్నం 3 గంటల తరువాత మాత్రమే బయటకు వెళ్లాలని, కాటన్ దుస్తులు ధరించాలి, చెప్పులు, గొడుగు, తాగునీరు తప్పని సరిగా వెంట తీసుకు పోవాలని చెప్పారు. అలాగే తరచూ నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్లపై అమ్మే కలుషిత పానీయాలు, ఆహార పదార్థాలు తీసుకోవద్దని, తాజా కూరగాయలు, పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. మితంగా భోజనం చేయాలని, ఎవరికైనా అస్వస్థత లక్షణాలు కనిపించిన వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు పుష్ప, అంజుల, అనుపమలు మరియు ఆశా కార్యకర్తలు మంజుల, కాంతమ్మ, నాగరత్నమ్మ, ఉమ, రత్న కుమారి పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్.అశ్వర్థ**

గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త



ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని సహాయ జిల్లా అగ్నిమాపక అధికారి ఎన్. అశ్వర్థ అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా బుధవారం మూడవ రోజు పట్టణంలోని తిలక్‌నగర్, ఎస్ఎల్‌వి థియేటర్ తదితర ప్రధాన కూడళ్లలో కరపత్రాలు పంచుతూ ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో పాడైనా వైర్లను వాడరాదని ఐఎస్ఐ మార్కు కలిగిన ఎలక్ట్రికల్ పరికరాలనే వాడాలని సూచించారు. అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఆర్పడానికి నీటిని నిల్వ వుంచుకోవాలన్నారు. అలాగే ఎల్‌పిజి గ్యాస్ వాడిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు బందు చేయాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరాముడు, ప్రతాప్‌నాయక్, గద్దల రమేష్, చంద్రశేఖర్, పెద్దిరెడ్డి, నూర్‌బాష, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 16-04-2025 PM 10:30 Page 1



# కళాశాల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే



భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

పట్టణంలోని బీరప్ప సర్కిల్‌లో నూతనంగా నిర్మిస్తున్న నారాయణ డిగ్రీ కళాశాల నిర్మాణానికి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం బుధవారం భూమిపూజ చేశారు. పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే, ఆయన సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మండలంలోని పాత కొత్తచెరువు గ్రామంలో శ్రీకాశిరెడ్డినాయన నూతన దేవాలయం ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక పూజలు చేసి హోమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు వారికి తీర్థప్రసాదాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తులతోనే కాదు డిజిటల్ శక్తులతోను అప్రమత్తత అవసరం

**పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న డిసిపిఓ మహేష్

బాల బాలికలకు వ్యక్తులతోనే కాదు డిజిటల్ శక్తులతో కూడా ముప్పు వాటి ల్లుతుందని డి సి పి ఓ మహేష్ తెలిపారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్, జిల్లా బాలల పరిరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో నేటితరం పిల్లలు ఆన్లైన్ వేధింపు లకు గురి కాకుండా ఎలాంటి విధి విధానాలు నిర్వహించాలి. బాల్య వివాహాలు అడ్డుకట్ట వేయడానికి డివిజన్ స్థాయి మత పెద్దలతో పుట్టపర్తి మండల సమాఖ్య సమావేశ మందిరంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా డిసిపిఓ మహేష్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దలు పిల్లల కోసం సమయం కేటాయించకపోతే జరిగే పరిణామాలు కు బాధ్యులమైతామని, పిల్లలలో మానసిక సంఘర్షణ మొదలవుతుందనీ, పిల్లలతో పెద్దలు గడపడం లేదని మొబైల్ వాడకం ఎక్కువ అవుతుందనీ పిల్లల ప్రవర్తనలో విపరీతమైన మార్పులు రావడం, పిల్లలు ఒంటరిగా ఉండాలని కోవడం,తన అభిరుచులకు అనుగుణంగా ఉన్న వారిని ఏరి కోరి ఎన్నుకోవడం, విష సంస్కృతిని పెంపొందించుకోవడం , చుట్టూ ఉన్న ప్రభావితం చేసే అంశాలకు గురి కావడం జరుగుతుందని అందుకోసం పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పిల్లలు చెప్పేది సావధానంగా వింటూ వారికి తోడుగా ఉండే విధంగా చూసుకోవాలని తెలియ చేశారు.అంతేకాక, పిల్లలు ప్రవరించే తీరుని బట్టి అనుమానంతో భయంతో పిల్లలకు బాల్య వివాహాలు చేస్తున్నారని వాపోయారు. చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప మాట్లాడుతూ ఏ ఇంట్లో అయితే పిల్లల కోసం కాకుండా పిల్లల తోటి జీవిస్తారో ఆ ఇంట్లో పిల్లలు సురక్షితంగా ఉంటారని ఆ పిల్లలు నవసమాజ నిర్మాతలు అవుతారని తెలిపారు. ఒకవేళ పిల్లలకు ఆన్లైనులో ఎవరి నుండైనా ప్రమాదం పొంచి ఉంది అని అనుమానం కలిగితే సైబర్ క్రైం టోల్ ఫ్రీ నంబర్ 1930 కి ఫోన్ చేయాలని అలాంటి వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకునే విధంగా కృషి చేయాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రొటెక్షన్ ఆఫీసర్ మురళిదర్ సోసియల్ వర్కర్ ఆనంద్,మత పెద్దలు అబ్దుల్ కయ్యూమ్,మహబూబ్ బాషా, ఇర్షద్, ఉమర్ ఫరూక్,మన్సూర్, జిల్లా వాల్మీకి సంగం అధ్యక్షుడు వీరనారప్ప తదితరులు పాల్గొన్నారు.

# కాలవ ప్రజా దర్బారుకు ఫిర్యాదుల వెల్లువ

**కణేకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులను సన్మానిస్తున్న తెదేపా నాయకులు

చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకే తొలి ప్రాధ్యాన్యత ఇస్తోందని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. కణేకల్లు మండల కేంద్రంలో బుధవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యేకి తమ సమస్యలు విన్నవించారు. ఎప్పటిలాగే రెవెన్యూ అంశాలకు సంబంధించి సమస్యలనే ఎక్కువ మంది అర్జీల్లో ప్రస్తావించారు. తాము ఎన్నుకొన్న ప్రజా ప్రతినిధికి నేరుగా ఇబ్బందులు చెప్పుకొనే అవకాశం లభించటం పట్ల స్థానికులు కృతజ్ఞతలు చెప్పుకొన్నారు. ప్రజలు తనపై పెట్టుకొన్న నమ్మకానికి అనుగుణంగా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని యన హామీ ఇచ్చారు. ఫిర్యాదు దారుల నుండి స్వీకరించిన అర్జీలను పరిశీలించిన ఆయన కొన్నింటికి అక్కడిక్కడే పరిష్కారం లబించేలా అధికారులకు ఆదేశాలిచ్చారు. మరికొన్నింటిని క్షేత్రస్థాయిలో వాస్తవాలు పరిశీలించి నివేదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ నాగేశ్వరరావు, తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ శ్రీనివాసులు, టిడిపి కన్వీనర్ లాలేప్ప, క్లస్టర్ ఇన్‌చార్జ్ అనంతరాజులు, కవిటి మహబూబ్, రైతు డిపో చాంద్‌బాషా, అనిల్‌కుమార్, గోపాల, నాగరాజు, బిటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై పంది దాడి తీవ్ర గాయాలు

**విడపనకల్లు, ఏప్రిల్ 16 ప్రభాత వార్త**



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సింగాడి లక్ష్మమ్మ

మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనిలో బుధవారం ఉదయం ఓ దారుణ ఘటన చోటుచేసుకుంది. స్థానికంగా నివసించే సింగాడి లక్ష్మమ్మ (70) అనే మహిళ ఇంటి నుంచి బయటకు వెళ్తున్న సమయంలో ఒక పంది ఒక్కసారిగా ఆమెపై దాడి చేసింది. ఈ ఘటనలో లక్ష్మమ్మకు చేతులు, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు వెంటనే స్పందించి గాయాలతో ఉన్న లక్ష్మమ్మను సమీపంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం ఆమెను ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు లక్ష్మమ్మ ఎడమ చేతికి మూడు కుట్లు వేసి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.ఈ ఘటనతో అంబేద్కర్ కాలనీలో తీవ్ర భయాందోళన నెలకొంది. ఇటీవల కాలంలో మండల కేంద్రంలో పందుల సంచారం బాగా పెరిగిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని వారు వాపోతున్నారు. పందుల బెడదపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత స్థానిక సంస్థలు, పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి పందుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

# వాట్సాప్ గవర్నెన్స్‌పై విస్తృతంగా అవగాహన కల్పించండి

## -జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**పుట్టపర్తి (కలెక్టరేట్), ఏప్రిల్ 16, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ వాట్సాప్ గవర్నెన్స్ ఉపయోగించుకు నేలా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లాకలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో గ్రామ వార్డు సచివాలయాల ఆధ్వర్యంలో వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలి అనే గోడపత్రికను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.ఏప్రిల్ 15తేదీనుండి ప్రతిఇంటికి మనమిత్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ప్రతి పౌరుడి ఫోనులో 9552300009 నెంబరు సేవ్ చేయించాలన్నారు..రాష్ట్ర ప్రభుత్వం మనమిత్ర పేరిట వాట్సాప్ గవర్నెన్స్‌ను అమల్లోకి తెచ్చిందన్నారు. దీని ద్వారా ప్రస్తుతం ప్రభుత్వం 210 సేవలు కల్పిస్తున్నామని, మరో వారంలో రోజుల్లో ఈ సంఖ్య 250కి పెంచుతున్నామనమని, పక్షం రోజుల్లో 350 సేవలు అందించనున్నామన్నారు. రాబోయే రోజుల్లో దాదాపు 1000 రకాల సేవలను పౌరులకు అందించాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. పౌరులకు కావాల్సిన ధృవపత్రాలు కూడా వాట్సాప్ ద్వారా అందించనున్నామన్నారు. ఆధార్ అనుసంధానం, డిజీలాకర్ల ద్వారా తమ ధృవపత్రాలను ఏ కార్యాలయానికి వెళ్లకుండా కేవలం తమ ఫోనులో ఉన్న వాట్సాప్ గవర్నెన్స మనమిత్ర ద్వారా ఇట్టే క్షణాల్లో పొందే సదుపాయం దీనిద్వారా కల్పిస్తున్నామన్నారు. డిజిటల్ సర్టిఫికెట్ చట్టబద్ధమేనని అన్నారు. అధికారులు కూడా పౌరులు డిజిటల్ సర్టిఫికెట్లను చూపిస్తే మళ్లీ ఫిజికల్ సర్టిఫికెట్లు సమర్పించాలనే ఒత్తిడి చేసే పరిస్థితి ఉండదన్నారు. పౌరుడు సమర్పించిన డిజిటల్ సర్టిఫికెట్ అసలైనదా కాదా అనేది క్యూఆర్ కోడ్ ద్వారా తనిఖీ చేస్తే ఇట్టే తెలిసిపోతుందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డిజిటల్ సర్టిఫికెట్ పౌరులు పొందుపరిస్తే మళ్లీ అధికారులు ఫిజికల్ సర్టిఫికెట్ సమర్పించమని ఒత్తిడి చేయరాదనికోరారు.మనమిత్ర వాట్సాప్‌గవర్నెన్స్ నంబరు 9552300009 కు జిల్లాల్లో, క్షేత్రస్థాయిలో విస్తృత స్థాయిలో ప్రచారం కల్పించాలని భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లను కోరారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు కూడా దీనిపైన అవగాహన కల్పించాలన్నారు. ఎలావాడాలి, ఎలాఉపయోగించుకోవాలి అనే దానిపైన అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపస్తకాల పంపిణీ...!

**ధర్మవరం, ఏప్రిల్ 16(ప్రభాతవార్త)**



విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు అందిస్తున్న ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి

పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలను ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మి పంపిణీ చేశారు. ఈ మేరకు బుధవారం కళాశాలలోని 270 మంది విద్యార్థినిలకు ఇన్చార్జిప్రిన్సిపల్ తోపాటు అధ్యాపకులు పుస్తకాలను పంపిణీచేశారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ... ప్రతిఏడాది లాగే ఈ ఏడాది ఇంటర్ ఫలితాల్లో విద్యార్థినిలు మంచి మార్కులు సాదించారన్నారు. దీంతో కళాశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చిన విద్యార్థినిలను అబినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పెద్దన్న, హాజీపీరా, ప్రబాకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ యువత వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

**రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 16 ప్రభాతవార్త:**



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు.

పట్టణంలోని బళ్లారి రోడ్డులో ఉన్న జామియా మహమ్మదీయ అరబిక్ కాలేజీ ముందు ముస్లిం మైనార్టీ యుత ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంబించారు. ఈ సందర్భంగా మతగురువులు , పెద్దలు హాజరుకాగా ముఫ్తీ నూర్ మొహమ్మద్ ప్రత్యేక దువా పట్టించారు. అనంతరం ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సైఫుల్లా, మహమ్మద్ గజాలి, మొహమ్మద్ జుబేర్, అబుకలాం, అబ్దుల్ ఖయ్యూంసాబ్, యూనుస్, బ్రెడ్ శర్మాస్, మహమ్మద్, రఫీక్, డాక్టర్ ముసబ్దిక్, ఎయిర్టెల్ అఫ్రోజ్ పాల్గొన్నారు.

# లక్షల విలువైన గడ్డివాము దగ్ధం

## అగ్నిమాపక శాఖ నిర్లక్ష్యం!

**విడపనకల్లు , ఏప్రిల్ 16 ప్రభాత వార్త :**



పూర్తిగా దగ్ధమైన గడ్డివాము

మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఓ రైతుకు చెందిన గడ్డివాముకు నిప్పు పెట్టడంతో సుమారు రెండు లక్షల రూపాయల విలువైన పశుగ్రాసం కాలి బూడిదైంది. మంటలు ఆర్పేందుకు ప్రయత్నించిన స్థానికులకు అగ్నిమాపక శాఖ సిబ్బంది నిర్లక్ష్యపూరిత సమాధానం షాక్‌కు గురిచేసింది. ఎస్సీ కాలనీకి చెందిన కర్రెప్ప తన పాడి పశువుల కోసం దాదాపు రెండులక్షల రూపాయలవిలువైన పశుగ్రాసాన్ని నిల్వ చేసుకున్నాడు. మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో భయాందోళనకు గురైన కాలనీకి చెందిన ఒక వ్యక్తి వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులకు ఫోన్ చేశాడు. అయితే, వారు ఘటనా స్థలానికి రాకుండా నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ చేసిన వ్యక్తికి అగ్నిమాపక సిబ్బంది "మీరు లైవ్‌లోకి వెళ్లి ఫోన్ చేయండి" అని సూచించడంతో ఆయనతో పాటు మిగిలిన స్థానికులు కూడా దిగ్భ్రాంతికి గురయ్యారు. పరిస్థితి యొక్క అత్యవసరతను గ్రహించకుండా వారు స్పందించిన తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అగ్నిమాపక సిబ్బంది నిర్లక్ష్యం మరియు సమీపంలో నీరు లేకపోవడం వల్ల మంటలు వేగంగా వ్యాపించాయి. మంటలను గమనించిన స్థానికులు తమకు తోచిన విధంగా ఆర్పే ప్రయత్నం చేసినా, అగ్ని తీవ్రత ఎక్కువగా ఉండటంతో గడ్డివాము పూర్తిగా కాలిపోయింది.ఈ దుర్ఘటనతో రైతు కర్రెప్ప తీవ్రంగా నష్టపోయాడు. తన పాడి పశువుల కోసం దాచుకున్న పశుగ్రాసం కళ్ల ముందే కాలిపోవడంతో ఆయన కన్నీరు పెట్టుకున్నాడు. ప్రభుత్వం వెంటనే స్పందించి తనను ఆదుకోవాలని ఆయన వేడుకుంటున్నాడు. అలాగే, నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన అగ్నిమాపక సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.గుర్తుతెలియని వ్యక్తులు కావాలనే ఈ పని చేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అగ్నిమాపక శాఖ తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది.

# విద్యుత్ సబ్ స్టేషన్ కు స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎంఎల్సీ గుండుమల

**గుడిబండ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



స్థల పరిశీలన చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని కెకె పాళ్యం గ్రామ సమీపంలో నిర్మించబోయే విద్యుత్ సబ్ స్టేషన్ స్థలాన్ని మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తిలు పరిశీలించారు.ఈ సందర్భంగా గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ మండలంలో లోఓల్టేజీ సమస్యతో రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేసిందని,ఈ నెల 18వ తేదీన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంఖుస్థాపన చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్,జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, క్లస్టర్ ఇంచార్జిలు లక్ష్మీ నరసప్ప, భీమరాజు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గుత్తి ఆర్ఎస్‌లో చోరీ



చోరీ జరిగిన దృశ్యం

**గుత్తి, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని గుత్తి ఆర్ఎస్ తోళ్ల షాపు కాలనీలో బుధవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. గోవిందు, సుగుణమ్మ దంపతులు తమ కుటుంబంతో పాటు ఓ శుభకార్యం నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని అగంతకులు లోనికి చొరబడి అందులో వున్న 20 వేల రూపాయలు నగదు, ఒక ఉంగరాన్ని చోరీ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

## - వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**గుంతకల్లు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

పెండింగ్‌లో వున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూటమి ప్రభుత్వం వెంటనే చెల్లించాలని వైఎస్ఆర్‌సిపి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీయాదవ్‌లు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇంజనీరింగ్, డిగ్రీ, ఫార్మసీ, ఎంబిఏ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలషిప్‌ల బకాయిలు పెండింగ్‌లో వున్నాయని పేర్కొన్నారు. కళాశాల యాజమాన్యాలు ఫీజులు చెల్లించమని విద్యార్థులపై ఒత్తిడి తెస్తుండడంతో చదువులు మానేసి పనులకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. 3,900 కోట్లు బకాయిలు వుంటే ప్రభుత్వం కేవలం 1,300 కోట్లు మాత్రమే చెల్లించిందన్నారు. విద్యార్థుల అవస్థలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఎప్పటికైనా బకాయిలు చెల్లించాలని వారు కోరారు. ఈ సమావేశంలో నాయకులు నక్క నారప్ప, మనీ, షాంతు, గణేష్, తదితరులు పాల్గొన్నారు

# అన్నదాతల నడ్డివిరుస్తున్న యూనియన్ బ్యాంక్ అధికారులు

## వడ్డీతోనే పంటరుణాలను రెన్యూవల్ చేయాలని నిరసన

**శెట్టూరు, ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

యూనియన్ బ్యాంక్ అధికారులుఅన్నదాతల నడ్డివిరుస్తున్నారని రైతులుప్రజాప్రతిధులు పేర్కొన్నారు. బుధవారం ములకలేడుయూనియన్ బ్యాంక్ కు తాళాలువేసి నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా.. ప్రతీ ఏటా రైతులతో కేవలం వడ్డీ చెల్లింపుతోనే పంట రుణాలనురెన్యూవల్ చేసే వారని ఇప్పుడుకుడా పాత పద్ధతితోనేపంటరుణాలను రెన్యూవల్ చేయాలని.. రైతులు పూర్తిగా నష్టపోయారని రైతు ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగాపంట రుణాలనురెన్యూవల్ చేయాలని యూనియన్ బ్యాంక్ అధికారులను నిలదీశారు. అందుకుస్పందించినబ్యాంక్ అధికారులు రైతుల డిమాండ్ లనుఅంగీకరించారు. రైతులు ప్రజాప్రతినిధులు నిరసన కార్యక్రమాన్ని విరమించుకున్నారు. ఈ కార్యక్రమంలో చీప్ మేనేజర్లు, శివప్రసాద్, లక్ష్మీప్రసాద్, మేనేజర్ జగదీష్. తెలుగుదేశం పార్టీ. ఎంపీటీసీ లింగప్ప. ఐ టి డి పి మండల అధ్యక్షుడు నరసింహులు. సర్పంచ్ లక్ష్మీదేవి నాగరాజు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రామరాజు. రైతులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించిన ఫైర్ సిబ్బంది...!

**ధర్మవరం, ఏప్రిల్ 16(ప్రభాతవార్త)**

పట్టణంలోని ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా బుధవారంపట్టణంలోని జేఆర్ శిల్క్ లో అగ్నిప్రమాదాలు వాటి నివారణ, జాగ్రత లపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రాధికారి ఎం.రాజు ఆధ్వర్యంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఏ విధంగా ఆర్పేవిదానం. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డెమో ద్వారా షాపింగ్ మాల్లో పనిచేసే సిబ్బం దికి అవగాహన కల్పించి వాటి ఉపయోగించు విధానంపై క్షుణ్ణంగా వివరించారు. ప్రజలకు అర్థవంతమైన రీతిలో ఆగ్ని ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నాసీర్‌హుసేన్ కేంద్ర మంత్రిగా ఖాయం

## - సన్మానసభలో ఎమ్మెల్యే భరత్‌రెడ్డి

**బళ్లారి, ఏప్రిల్16, ప్రభాతవార్త;**

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డా.సయ్యద్‌నాసీర్ హుసేన్ కేంద్ర మంత్రి ఖచ్చితంగా అవుతారని, మాకందరికీ ఆదర్శమవుతారని స్థానిక ఎమ్మెల్యే భరత్‌రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీచే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్‌నాసీర్ హుసేన్ అభినందన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డా.నాసీర్‌హుసేన్ విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా సేవలు చేశారని, నేడు ఈ స్థాయికి ఎదిగారని, ఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా తన రాజకీయ జీవితం ప్రారంభించిన ఆయన నేడు కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకుడిగా అయ్యారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కార్యకర్తల శ్రమ చాలా ఉన్నదన్నారు. కార్యకర్తలకు బలం నింపే కార్యం నాయకుల నుంచి జరగాలని చెప్పారు. ఎవరో చేసిన కుతంత్రంతో మంత్రి స్థానం కోల్పోయిన ఎమ్మెల్యే బి.నాగేంద్రకు తిరిగి మంత్రి పదవి ఇవ్వాలని, ఆయన మంత్రిగా అయితే తాను బళ్లారి జిల్లా ఇన్‌చార్జిగా ఉన్నట్లేనని చెప్పారు. ఈ సందర్భంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ సమితి(డీసీసీ) అధ్యక్షుడు అల్లం ప్రశాంత్, రూరల్ అధ్యక్షుడు శివయోగి, మాజీ ఎమ్మెల్సీ అల్లం వీరభద్రప్ప, కాంగ్రెస్ పార్టీ ఆయా విభాగాల నాయకులు, పదాధికారులు, వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశం రసాభాస

## పింఛన్ల విషయంపై ఎంపీపీ, టిడిపి సర్పంచ్‌లు వాగ్వివాదం

## ఉపాధి ఏపీఓ వెంకటేష్ నాయక్ పై ఎంపీపీ ఆగ్రహం



ఎంపీపీ భాగ్యమ్మతో వాగ్వివాదం చేస్తున్న టిడిపి సర్పంచులు

**కనగానపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా సాగింది.ఈ సమావేశంలో ఎంపీపీ భాగ్యమ్మ మాట్లాడుతూ ప్రస్తుత టిడిపి ప్రభుత్వంలో కొన్ని గ్రామాల్లో పింఛన్లను పంపిణీ చేయకుండా వైసిపి పార్టీ చెందిన అర్హులైన వారికి పింఛన్లు ఇవ్వకుండా టిడిపి నాయకులు తొలగిస్తున్నారని మాట్లాడుతుండగా టిడిపి సర్పంచులు ,ఎంపీటీసీలు కలుగజేసుకొని గత వైసిపి ప్రభుత్వం లో టిడిపి పార్టీకి చెందినవారి పింఛన్లు మీ సొంత గ్రామం తూముచెర్ల లో పింఛన్లు పంపిణీ చేయకుండా తొలగించారని గతంలో మీరు పించన్ దారులను ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ప్రస్తుతం మా టిడిపి ప్రభుత్వం వచ్చింది కాబట్టి మేము కూడా పింఛన్లు ఇవ్వమని ఆమెతో వారు వాగ్వాదంతో సభ రసా బసాగా మారింది. అధికారులు, పోలీసులు జోక్యం చేసుకొని వివాదాన్ని సద్దుమణిగించారు. అనంతరం ఏపీవో వెంకటేష్ నాయక్ గత ప్రభుత్వంలో ఉపాధి హామీ కింద పండ్ల మొక్కలు పెంపకం చేపట్టిన రైతులకు బిల్లులు పెట్టకుండా చాలా నిర్లక్షయంగా వ్యవహరిస్తున్నాడని ఇది మంచి పద్ధతి కాదని ఆయనపై ఎంపీపీ భాగ్యమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సర్వసభ్య సమావేశానికి పదిమంది సర్పంచులు హాజరు కాలేదు. అలాగే చాలా శాఖ అధికారులు సర్వసభ్య సమావేశం ఉన్నప్పటికీ దుమ్మా కొట్టారు. దీంతో సభ ప్రారంభమైన కొద్దిసేపటికి ముగింపు చేశారు. దుమ్మా కొట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంఈఓ అరుణమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాబా ఫక్రుద్దీన్, ఎంపిహెచ్ ఈఓ మనోహర్ బాబు, కార్యాలయ ఏవో వెంకటాచలపతి, మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమారి, హెల్త్ సూపర్వైజర్ ప్రశాంతి, సర్పంచులు ,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి -ఎంపిడిఓ గంగాధర్

**గుడిబండ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**



ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపిడిఓ

మండల పరిధిలోని తాళ్ళకెర గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపిడిఓ గంగాధర్ పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని అలాగే రోజు వారి పూర్తి వేతనం అందేవిధంగా పనులు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎపిఓ శివన్న, ఫీల్డ్ అసిస్టెంట్ చిత్రశేఖర్ పాల్గొన్నారు.

# బోరంపల్లి గ్రామంలో చిరుతల సంచారం

**కళ్యాణదుర్గం రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో చిరుత పులి సంచారం రైతు జగదీష్ వ్యవసాయ తోటలో మొక్కజొన్న సాగు చేశాడు మంగళవారం సాయంకాలం మొక్కజొన్న తోటలో పనికి నిమిత్తం వెళ్లగా ఒక్కసారిగా మొక్కజొన్న లోపల నుంచి చిరుత పులి దాడి చేయడం జరిగినది అప్రమత్తమైనా రైతు జగదీష్ కేకలతో పరుగులు పెట్టాడు స్థానికంగా ఉన్న రైతులు జగదీష్ కేకలు వినపడడంతో రైతులు ఇరుగు పురుగు రైతులు ఉదయ్ కిరణ్ తిరుమల రామాంజనేయులు రోజమ్మ అక్కడికి వచ్చారు ఏమైంది అని అడిగి తెలుసుకున్నారు. ఒక చిరుత పులి రెండు పిల్లలు ఉన్నట్లు రైతులు చెబుతున్నారు. అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అటవీశాఖ అధికారులు స్పందించి చిరుత పులి లను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

# షెడ్యూల్డ్ కులాలకు పెద్దపీట వేసిన ప్రభుత్వం టీడీపీ

**పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 16 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన షెడ్యూల్డ్ కుల వర్గీకరణకు మంత్రివర్గ ఉప సంఘం ఏకగ్రీవ తీర్మానం చేసి ఆమోదించింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మరియు మాదిగ ఉప కులాల తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు,మరియు నందమూరి బాలకృష్ణకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు సమాజంలో అత్యంత హీనంగా చూడబడే మాదిగ కులాలకు పెద్దపీట వేసిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను తప్పకుండా షెడ్యూల్డ్ వర్గీకరణ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. మాదిగలు మరియు ఉపకులాల అభ్యున్నతికి పాటుపడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధను ముఖ్యమంత్రి చంద్రబాబు నెరవేరుస్తున్నారు. మాల మాదిగలకు మా సమాజంలో ఎంతో గౌరవ ప్రతిష్టలు నిలిపే విధంగా తీసుకున్నటువంటి ఈ ప్రతిష్టాత్మక నిర్ణయానికి యావత్తు మాదిగ జాతి బిడ్డలందరూ తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు కి జన్మంతం మీద పడి ఉంటుందని తెలిపారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ సుధాకర్ నాయుడు కు సన్మానం

**కనగానపల్లి ఏప్రిల్ 16 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రాప్తాడు మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా నూతనంగాఎన్నికైన వేపకుంటసుధాకర్ నాయుడు ను టిడిపి నాయకులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, అధికారులు ఆయనకు శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్య, ఎంపీడీవో అనిల్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాబా ఫక్రుద్దీన్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సుధాకర్ సన్మానిస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు

